www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం, 16 నవంబర్ 2023 పేజీలు : 10



## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ జగదీష్ సాన్ కర్, ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు

2లో..

# ప్యాకేజీతో పార్టీల మార్పు

- కొన సాగుతున్న జంప్ జిలానీ ప్రక్రియ
- గోడ దూకే వారంతా ప్యాకేజీ కుదిరిన వారే
- నియోజక వర్గంలో జోరందుకున్న చర్చ

పెద్దపల్లి నియోజక వర్గం లో ప్రధానంగా పోటీ పడుతున్న రాజకీయ పార్టీల్లో జంప్ జిలానీలు యధేచ్ఛగా పార్టీ లు మారుతున్నారు.ఎన్నికలు సమీపిస్తున్నకొద్ది చేరికలు కూడ పెరుగుతునే ఉన్నాయి. చేరికల సునామీ అంటూ, ఫలానా పార్టీ ఖాళీ అంటూ ఎవరికి వారే గొప్పలు చెప్పుకోవడం రోజు వారి మాములు విషయం గా మారి పోయింధి. ఎన్నికల తేధి ప్రకటించి నప్పటి అన్నీ ప్రముఖ పార్టీ ల్లో చేరికలు జోరంధుకున్నాయి.ప్యాకేజీ సెట్ చేసుకుని పార్టీ లు మారుతున్నారనేది నియోజక వర్గ ప్రజల టాక్. తనున్న పార్టీ లో తన కొచ్చే లాభ నష్టాలను బేరీజు వేసుకుంటూ,పార్టీ లు మారడం, సరిగ్గా ఎన్నికల సమయం లోనే తమ తమ రంగును జంప్ జిలానీలు బయట పెడుతూ ఉంటారు. అయితే ఇదంతా అవకాశ వాద రాజకీయం తప్ప మరోకటి కాదు. కొందరు కుల పరంగా,మరి కొందరు మత



2లో..

పరంగా, కొందరు పదవుల పరంగా,మరి కొందరు నగదు పరంగా ఇలా రక రకాల దారులతో తమ స్వప్రయోజనాల కోసం ప్రాకులాడటం వీరి ముఖ్య ఉద్దేశ్యం. వీరికి పార్టీ సిద్దంతాలు, పార్టీ వీరికి చేసిన ఉపకారాలు, వ్యక్తి గత విలువలు, లాంటివి ఏమి ఉండవు, కావాల్సిందల్లా తన లబ్ది. అందుకోసం ఎంత వరకైనా తెగిస్తారు.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్

## ఐదేళ్లు అక్షర యాత్ర..!
## ఎన్నికల్లో యాచక పాత్ర..?

- నాటి నుంచి నేటిదాకా జర్నలిజానికి విలువేది..?
- ఐదేళ్లు వాడుకునోళ్లకు వాడుకున్నంత..
- ఎన్నికలు వస్తే వాళ్లకు మనమో “మాయదారి సంత




**వరంగల్, నెక్కొండ, అక్షరం న్యూస్:** స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడింది జర్నలిస్టుల అక్షర పోరాటం వల్లనే.. కానీ జర్నలిస్టులు ఎవరు స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపు పొందలేదు. మొన్నటికి మొన్న తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశానికి ఎత్తింది. మనమే.. దానికి పోరాట యోధుల జాబితాలో మన పేరు లేదు.. ఐదేళ్లపాటు ఏ పార్టీ అయినా సరే నాయకుడు వెంట ఉండి అతడు చేసే ప్రతి కార్యక్రమాన్ని పత్రికల ద్వారా వెలుగులోకి తెస్తూ అతనికి గుర్తింపు తెచ్చేది మనమే.. కానీ ఎన్నికలు వచ్చాయి అంటే చాలు మనం వాళ్లకు ఒక మాయదారి సంతలా కనిపిస్తాం. ఇంకా పచ్చిగా చెప్పాలంటే యాచకుల్లా కనిపిస్తుంటాం. ఐదేళ్లు వీళ్ళ కోసం నిరంతరం పనిచేసిన వాళ్ళు గుర్తుండరు.

2లో..

## క్యాతనపల్లి గేటు వద్ద రైలు ఢీకొని
# ఇద్దరు యువకుల మృతి

- ప్రమాదవశాత్తు రైలు ఢీకొన్న ప్రమాదంలో గేటు వద్ద ఒక యువకుడు,మరొక యువకుని ఈడ్చుకేళ్ళటంతో కూడా మృతి
- బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో బాల్క సుమన్ ను ఎన్నికల్లో ఓడించాలి
- కాంగ్రెస్ నాయకుల ఆందోళన
- ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్
- సిఐ,ఎస్ఐ స్థలానికి చేరుకొని వివరాలు సేకరణ





**మంచిర్యాల బ్యూరో రామకృష్ణాపూర్ (అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి రైల్వే గేటు వద్ద బుధవారం రాత్రి సుమారు–7 గంటల ప్రాంతంలో జరిగిన ఘోర సంఘటనలో కేరళ ఎక్స్ప్రెస్ రైలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల నుంచి వస్తున్న సమయంలో ఆ రోజు రైల్వే గేటు మిగతా2 లో..



- -దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు
- నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలు..
- పేదల పాలిట దేవుడు సీఎం కేసీఆర్
- -తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతుంది సీఎం కేసీఆర్
- -రామగుండం లోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలి
- -మీ బిడ్డను నేను ఆదరించండి...కారు గుర్తుకు ఓటు వేసి దీవించండి
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

## కాంగ్రెస్ మాటలు నమ్మితే
# నట్టేట మునిగినట్టే..

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ పేదల పాలిట దేవుడిగా నిలిచారని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమం కు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై మాట్లాడారు. ఎన్నికలు రాగానే దొంగ మ్మొక్కులు మ్మొక్కుతూ లేనిపోని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్నా కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాలు బుగ్గిపాలవుతాయని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సంక్షేమ అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.

2లో..

# కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేట మునిగినట్టే..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్,బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఆయా పార్టీల కుళ్లు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకు సాగుతున్నాయని అన్నారు.నన్ను నమ్మించి నన్ను గెలిపించిన నా రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలనురామగుండం లో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు. అత్యాధునిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరిక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా అరిగోస పడ్డారని,వారి నమ్మితే గోసపడుతామని మోసపోతాం అని అన్నారు.తెలంగాణరాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటి కి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నా సీఎం కేసీఆర్ కి ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమయోగ్యంగా ఉందని, ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు,వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టా రన్నారు.గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న 'ఆసరా పెన్షన్' ను కెసిఆర్ రూ.2,016కు పెంచడం జరిగిందని,తిరిగి అధికారంలోకి రాగానే దశల వారీగా రూ.5,016కు పెంచుతామని అన్నారు.అలాగే దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే రూ.4,016కు పెంచడం జరిగిందని, నూతన ప్రభుత్వ హయాంలో 6 వేలకు పెంచుతామన్నారు. పంట పెట్టుబడి సాయం 'రైతు బంధు' ప్రవేశపెట్టింది కేసీఆర్ రేనని ప్రస్తుతం 10వేల రూపాయలు ఉన్న రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచుతామన్నారు. రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని,రేషన్ బియ్యంపై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాలనుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు 'అన్నపూర్ణ' పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 'కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు.అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామన్నారు.సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామన్నారు. 5లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 'కెసిఆర్ ఆరోగ్య రక్ష' పేరుతో 15 లక్షలకు పెంచుతామన్నారు.అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామన్నారు.నిర్ణయం తీసుకుంటుందన్నారు. ాకరోనా మూలంగా దాదాపు రెండు సంవత్సరాలు పాలన కుంటుపడినా, నిధుల కొరత లేకుండా నియోజకవర్గంలో అభివృద్ధిని చేపట్టామన్నారు.

ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటీ పార్క్,ఇండస్ట్రియల్ పార్క్, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సముదాయం,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం,దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతులకు ఖుర్జ్ కమ్మి భూములకు పట్టాలు, యైటింక్లైన్ కాలనీ-పోతన కాలనీ మధ్య బ్రిడ్జి, కుందన పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గం లో దాదాపు 65 వేల కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా ఉన్నారని,వారంతా కెసిఆర్







రుణం తీర్చుకొని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి,అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. విజయమ్మ ఫౌండేషన్ ద్వారా మహిళ సాధికారత కేంద్రాలను ఎర్పాటు చేసి ఉచితంగా కుట్టు మిషన్ లో శిక్షణ అందించామన్నారు.సిఎం కేసీఆర్ ఋణం తీర్చుకోవాలని ముచ్చటగా మూడవ సారి కేసీఆర్ ని సిఎం చేయాలనీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందు ఆశీర్వాదం అందించాలన్నారు. ఈ నెల 18 వ తేదిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ రోడ్ షోలో ఈ ప్రాంత ప్రజలందరు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకురాలు మూల విజయ రెడ్డి,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జక్కుల తిరుపతి,మేకల సమ్మయ్య యాదవ్,సింహాచలం రాత్నకర్,ముప్పిడి సత్యప్రసాద్,మెహిద్ సన్ని,మేకల అబ్బాస్,ఇరుగరాళ్ల శ్రావన్,స్వప్న పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**రాజన్న సిరిసిల్ల బ్యూరో 15, (అక్షరం న్యూస్):** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ జగదీష్ సౌన్ కర్,ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్ లలో ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ జగదీష్ సౌన్ కర్, ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ లు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ జగదీష్ సౌన్ కర్, ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు లు మాట్లాడుతూ.... రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు పార్టీలు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల లోగా ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా వేదికగా ఫేక్ న్యూస్ లు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టవద్దన్నారు. వాటిని సామాజిక మాధ్యమాల వేదికగాపంచుకోవద్దన్నారు. అలాంటి పోస్టులు పెట్టే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎన్నికల లో బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల కు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వివరించారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్వేచ్ఛాయుత ప్రశాంత పారదర్శక వాతా వరణంలో నిర్వహించేందుకు అవసర మైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదా నంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, వేముల వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వేములవాడ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూముల ను ఏబిసిడి కేటగిరీలుగా విభజించి ఈవీఎంలను భద్రపరుస్తామన్నారు. పోలింగ్ అయిన ఈవీఎంలను ఏ,బి స్ట్రాంగ్ రూములలో, కమిషన్ సమయం లో పనిచేయని ఈవీఎంలను సి స్ట్రాంగ్ రూమ్లో, రిజర్వుడ్ చేసిన ఈవీఎంలను డి కంట్రోల్ రూమ్ లో భద్రపరుస్తామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు హెూం ఓటింగ్ లో భాగంగా నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం 80 సంవత్సరాలు, ఆపైన వయస్సు గల వృద్ధులు, 40% ,ఆపైన వైకల్యం కలిగిన దివ్యాంగుల చెంతకు వారు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే లా చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో ఉండి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలి పారు. నియోజకవర్గ ట్రైనింగ్ సమయం లో అక్కడే ఫెలిసిటేషన్ కేంద్రాన్నిఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా చూస్తామన్నారు. పోలీస్ లు, అత్యవసర సర్వీస్ లలో ఉండి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న సిబ్బందికి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ విని యోగించుకునేందుకు ఫెలిసి టేషన్ సెంటర్ ఏర్పాటు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుమ తుల కోసం సువిధ హెూటల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎన్నికలలో ఎలాంటి ఉల్లంఘనలో జరిగిన సి.విజిల్ కు ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. సీ విజిల్'ని వినియోగించుకోవాలి : కలెక్టర్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సీ విజిల్ యాప్ను ప్రజలు వినియోగించుకో వాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభ్యర్థులు, ఏజెంట్ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు చెప్పారు. అభ్యర్థులు పార్టీల ఏజెంట్లు ప్రతినిధులు సివిల్ ల్యాప్ లు తమ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకోవ డంతో పాటు ప్రజలు కూడా దానిని డౌన్లోడ్ చేసుకునేలా చైతన్యం చేయాల న్నారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినా యాప్ ద్వారా ఫిర్యాదు చేయా లని, ఫిర్యాదుదారుడి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు. 100 నిమిషాల్లో ఫిర్యాదులు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ యాప్ ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని సూచించారు. 1950 టోల్ ఫ్రీ నంబరు ద్వారా సైతం ఫిర్యాదు చేయవచ్చుననీ పేర్కొన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్ , మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాకేజీతో పార్టీల మార్పు

(మొదటి పేజీ తరువాయి)

వేరే పార్టీ తో పాకేజ్ సెట్ అవ్వగానే ఏవో సోళ్ళు కారణాల తో పార్టీ కు గుడ్ బై చెప్పి వేరే పార్టీ కండువా కప్పుకోవడం వీరికి కొత్తేమీ కాధు, కొందరైతే కేవలం అధికార పార్టీ తోనే ప్రయాణం చేయాలనే ఉద్దేశ్యం లో ఉంటారు. ఏ పార్టీ అధికారం లో ఉంటే అదే పార్టీ లోకి జంప్ అవడం దానికి తోడు, ప్రాంత అభివృద్ధి కోసం పార్టీ మారాననే కుంటి సాకులతో తమను తాము సమర్థించు కుంటారు. ఇదే దారి లో ఓ చిన్న కార్య కర్త నుంచి మంచి పదవిలో వెలిగిన రాష్ట్ర,జాతీయ నాయకుల్లో కూడ జంప్ జిలానీలు కనబడుతూనే ఉంటారు. పెద్దపల్లి నియోజక వర్గం లో ఎన్నికల ప్యాకేజీ జోరు మీద ఉంది. నాయకుడికి ఒక రేటు,చురుకైన కార్యకర్త స్థాయి వారికి వేర్వేరు ప్యాకేజీ , పదవి లో ఉన్న వారికి ఒక రేటు ఉంటే, మాజీ లకు మరొక రేటు, ఎంత మంధి తో కలిసి పార్టీ మారుతారో వారికో రేటు ఇలా రక రకాల ప్యాకేజీ ల తో జంప్ జిలానీ లు ఒప్పందం చేసుకుని పార్టీ లు మార్తున్నారనే గుస గుస లు నియోజక వర్గం లో హాట్ టాపిక్ గా మారాయి. ఎన్నో ఏళ్లుగా ఓ ప్రధాన పార్టీల కు విశ్వాసంగా ఉండి, ఒక్క సారి గా పార్టీ మారడం లాంటి సంఘటనలు నియోజక వర్గ ప్రజల్లో అనుమానాలు రేకేస్తున్నాయి. అధికారం ఉండే పార్టీ వైపే గాలి వీచినట్లుగా అందరూ దూకేస్తుంటారు. నియోజక వర్గ ప్రయోజనాలు అంటూ మబ్యపెట్టె ప్రకటనల తో ప్రజలను పక్కదారి పట్టించి తమ వ్యక్తి గత ఎధుగుదల ను చూసుకోవడం తప్ప మరేం కాధు,ఈ మధ్య కాలం లో నియోజక వర్గం లో జరుగుతున్నా పరిణామాలే ఇందుకు నిదర్శనం.

## ఐదేళ్లు అక్షర యాత్ర..! ఎన్నికల్లో యాచక పాత్ర..?

(మొదటి పేజీ తరువాయి)

కనీసం వాళ్లకైనా ఏదైనా చేద్దామని ఆలోచన ఉండదు. వీళ్లకు గుర్రం ఏదో గాడిద ఏదో కూడా తెలియదు. ఈ మధ్య నాయకులు ప్రకటనల కోసం వెళితే కార్యకర్తలను చీదరించుకున్నట్లు చీదరించుకుంటున్నారు. ఇప్పుడు ఆ స్థాయి కూడా దాటింది. కొందరు నాయకులు పిఏలు లోపలికి కూడా వెళ్ళనివ్వకుండా, నాయకులను కలవనివ్వకుండా బయటికి పంపిం చేస్తున్నారు. అంతగా దిగజారిపోయింది మన స్థాయి. మళ్లీ ఎన్నికలు అయిపోగానే మనం గుర్తొస్తాం. ప్రెస్ మీట్లు, కార్యక్రమాలు వీలైతే ఒక చాయ్.. కుదిరితే ఓ పూట భోజనం.. ఇదే మన బతుకులు.. పాత్రికేయులారా.. మీ ముందున్నవి రెండే ఆప్షన్స్.. ఒకటి వాళ్లతో రాజీ పడిపోండి. లేదా అక్షరమే ఆయుధంగా ఆడుకోండి.. పోటాపోటీగా పరిగెత్తుకుంటూ వెళ్లి అవసరం ఉన్నా లేకున్నా గొట్టాలు పట్టుకొని కొందరు, కెమెరాలు పట్టుకొని మరికొందరు వాళ్ళ చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే మన విలువ వారికి ఎలా తెలుస్తుంది. అందరూ అనుకొని ఒక్క మాట మీద ఉండి మూడు రోజులు అన్ని పార్టీల వార్తలు ఆపేయండి.. కానీ అది మన వల్ల కాదు.. అలాంటప్పుడు రాజీమార్గమే రాజమార్గం భజన చేసి ముక్తి పొందండి.. ఫ్రీగా చాయ్ తాగండి.. అదొక్కటే మీకు నేతల వల్ల కలిగే లాభం. – వేదనతో ఓ పాత్రికేయుడు(రాజులపాటి.మురళి జర్నలిస్ట్)

## .. ఇద్దరు యువకుల మృతి

(మొదటి పేజీ తరువాయి)

మూసి ఉంచడంతో వాళ్ళ యొక్క బైకును రైల్వే గేటు కింద నుంచి వంగి తీసుకొని రైలు పట్టాల మీదుగా వస్తుండగా ఊహించని విధంగా ఒక ఎక్స్ప్రెస్ రైలు వచ్చి ఢీకొనడంతో బైక్ తో పాటు సురేష్ అనే యువకుని మృతుని శరీరం కొంత దూరం వెళ్లి ప్రమాద స్థలంలో అక్కడికక్కడే మృతి చెందాడు.దాంతో స్థానికులు మాట్లాడుతూ.. పట్టణంలోని ఆర్కే-1 సుభాష్ నగర్ కాలనీకి చెందిన యువకులుగా వాళ్లు నివసిస్తున్నట్లు ప్రచారం సాగింది.ఆ రైలు ఢీకొన్న ప్రమాదంలో అతనితోపాటు చందర్ అనే మరో యువకుడు కూడా మృతి చెందినట్లు అతని మృతదేహం కూడా ట్రైన్ లాక్కెళ్ళినట్లు అతని మృతదేహం ఎసిసి సమీపంలోని ఒకవాగులో పడినట్లు తెలుస్తుంది.

**౨ కాంగ్రెస్ నాయకుల ఆందోళన..**

క్యాతనపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు నిర్మాణ పూర్తి చేయకపోవడం వల్లనే బుధవారం జరిగిన సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందగా క్యాతనపల్లి రైల్వే గేటు వద్ద ఒకరు మృతి చెందినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్,పి.రఘునాథ రెడ్డిలు తెలిపారు.ముఖ్యంగా బాల్క సుమన్ నిర్లక్ష్యం వల్లనే ఎంతోమంది ప్రాణాలు అక్కడి రైల్వే గేటు వద్ద గాలిలో కలిసినట్లు గుర్తు చేశారు.బాల్క సుమన్ ఆ రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయకపోవడం వల్లనే రామకృష్ణాపూర్ ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.ఆ మృతుల కుటుంబానికి 25 లక్షల ఏక్స్గ్రేషియాతో పాటు కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల 30న జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమను ఓటుతో బుద్ధి చెప్పి చిత్తుగా ఓడించాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆ మృతుల కుటుంబానికి అండదండలుగా ఉంటుందని పేర్కొన్నారు.ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివేక్ కొడుకు వంశీకృష్ణ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,సత్యపాల్ ,గోపతి రాజయ్య,బింగి శివ కిరణ్,ఎర్రబెల్లి రాజేష్,కనకరాజు పాల్గొన్నారు.

**– మందమర్రి సిఐ రామకృష్ణాపూర్ ఎస్సై పోలీసులు విధులు**

క్యాతనపల్లి రైల్వే గేటు వద్ద ఆరోజు జరిగిన సంఘటనలో ఊహించని విధంగా మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మందమర్రి సిఐ రామకృష్ణాపూర్ ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించడంతోపాటు విధులు నిర్వహించారు.ఆ సందర్భంగా గేటు వద్ద మృతి చెందిన ఆ యువకుని బాడీని మంచిర్యాల ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకున్నారు

## ఘనంగా బాలల దినోత్సవం విజ్ఞాన్‌లో వేడుకగా స్వయంపాలన



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ - (అక్షరం న్యూస్):** పిల్లలు పెద్దోల్లయ్యారు... పెద్దరికాన్ని ఆపాదించుకొని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శించారు. స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా, స్థానిక విజ్ఞాన్ హైస్కూల్లో బుధవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వయంపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఒక్కరోజు విద్యార్థులుగా ప్రతిభ చాటుకున్నారు.. ప్రతిరోజూ పాఠాలు విన్న చిన్నారులే శ్రద్ధగా పాఠాలు చెప్పే పంతుళ్ళయ్యారు... పసిప్రాయంలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి సరికొత్త అనుభూతికిలోనయ్యారు... తదుపరి మధ్యాహ్నం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సైతం తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఆద్యంతం వేడుకగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు బొద్దుల సుదర్శన్, ప్రిన్సిపాల్ గణేష్ , సురేందర్ , ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**పెద్దపెల్లి టౌన్ నవంబర్ 15 అక్షరం న్యూస్:** డాక్టర్ టి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు పెద్దపల్లి పట్టణంలోని వారి నివాసం లో కారుకూరి సుధాకర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. సంబరాలను వారి హస్పటల్ సిబ్బందితో జరుపుకున్నారు.

## డోలు వాయిద్యాలతో, డప్పు చప్పుళ్లతో, విజ్జన్నకు ఘన స్వాగతం



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 15 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అని కోరి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే మేలును ప్రజలకు వివరించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ప్రజలందరికీ వివరించారు. ఈ ఎన్నికల ప్రచారంలో విజయరమణ రావు మాట్లాడుతూఇంత గొప్ప ఘన స్వాగతం పలికిన అప్పన్నపేట గ్రామ ప్రజలకు, సోదరీమణులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేక నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, నాకు విదేశాలలో బ్యాంక్ ఖాతాలు ఉన్నాయని వాటి ద్వారా భారీగా లావాదేవీలు జరిగాయని దొంగ డాక్యుమెంట్లు తయారు చేసి నా ఫోటో మార్ఫింగ్ చేసి నా సంతకాలను ఫోర్జరీ చేసి నా నామినేషన్ ను తిరస్కరించడానికి విశ్వప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మరియు వారీ అనుచరులు విఫలమయ్యారని చివరికి న్యాయమే గెలిచింది అని తెలిపా. ఈ బీఆర్ఎస్ మోసాలు చేయడం, అవినీతి చేయడం వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ఈ బీఆర్ఎస్ పార్టీ వారీ అసత్య ప్రచారాలను ఎవరు నమ్మవద్దు అని వారికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు మరియు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్

- **ఆ నలుగురు వల్లే బీఆర్ఎస్ కి నష్టం**
- **కేకే గెలుపు కోసం కృషి చేస్తానని హామీ**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ సామల పావని**






రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 15 (అక్షరం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ విడిపోయి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ సామల పావని. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీకి చెందినటువంటి సామల పావని దేవదాస్ బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో సిరిసిల్లమున్సిపల్ చైర్మన్ గా పనిచేస్తూ సిరిసిల్లను ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేసి ఢిల్లీ స్థాయి లో ఐదు అవార్డులు తీసుకురావడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఒక కార్యకర్తకు ఇచ్చిన విలువ కూడా మాజీ మున్సిపల్ చైర్మన్ గా నాకు విలువ ఇవ్వడం లేదని అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీకి సంబంధించి ఎటువంటి కార్య క్రమాలకు నన్ను ఆహ్వానించడం లేదని అన్నారు. మనసు చంపుకొని బీఆర్ఎస్ పార్టీలో పని చేయలేక కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ నలుగురు నాయకులు మాత్రమే పార్టీని, సిరిసిల్లను శాసిస్తున్నారని కేటీఆర్ కూడా ఆ నలుగురు మాట వింటూ మిగతా వాళ్ళందర్నీ పట్టించుకోవడంలేదని ఆరో పించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రచారం కొనసాగిస్తానని అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ రాపల్లి దేవ దాస్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,వైద్య శివప్రసాద్, యేల్లే లక్ష్మీనారాయణ, గోలి వెంకటరమణ, కల్లూరు చందన, సామల దేవదాస్, వెలుముల స్వరూప, ఆడెపు చంద్రకళ, మ్యా ప్రసాద్, గొనె ఎల్లప్ప, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు వద్దు.. ఆశతో జీవిద్దాం..!



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 15/అక్షరం న్యూస్:** చిన్న సమస్యలకే ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారం కాదని,ఆశతో జీవించాలని పలువురు ప్రతినిధులు అన్నారు. గోదావరిఖనిలోని కాకతీయ నగర్ కు చెందిన కాటిపెల్లి రాజ్ కుమార్(38) అనే సింగరేణి ఉద్యోగి ఇగివల ఆత్మహత్య చేసుకోగా,ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం నేత్రదాత రాజ్ కుమార్ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు సీహెచ్.యోగేష్,కే.ఎస్.వాసు ఆధ్వర్యం లో నిర్వహించారు. నేత్రదాత కు ఘనంగా నివాళులు అర్పించారు. దుఃఖంలో కూడా రాజ్ కుమార్ నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు సీహెచ్.యోగేష్, కే.ఎస్.వాసు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొడ్డు రవీందర్ అభినందించారు. వారికి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలతో కుటుంబాలు చిన్నాభిన్నమై రోడ్డున పడుతున్నాయని,ఆవేశంలో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని,నిండు నూరేళ్ళు బతకాల్సిన వారు క్షణికావేశ నిర్ణయాల వల్ల శవాలుగా మారి కుటుంబాలను శోక సముద్రంలో ముంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదని,బతికి సాధించాలని పిలుపునిచ్చారు. రాజ్ కుమార్ నేత్రాలు మరో ఇద్దరి అంధులకు చూపునివ్వడం ద్వారా రాజ్ కుమార్ సజీవంగా ఈ లోకాన్ని చూస్తున్నారన్నారు. నేత్రదాత తల్లి ప్రమీల, భార్య మహేశ్వరి, అక్కలు, బావలు స్వరూప-యుగేందర్, సరిత-శ్రీనివాస్, అనిత-సురేష్, శ్రీలత-రమేష్ ను సదాశయా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు నూక రమేష్, కే.ఎస్.వాసు, యోగేష్, బొడ్డు రవీందర్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తానిపర్తి విజయలక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనోజ్ అగర్వాల్, కమాన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి సానా రామకృష్ణ రెడ్డి, శంకర్ తదితరులు అభినందించారు.

# పెద్దపల్లి బీఆర్ఎస్ కౌన్సిలర్లు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- **కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 15 అక్షరం న్యూస్:** పదేళ్ల పాలనకు విసిగి చెందిన ప్రజలు నాయకులు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పెద్దపల్లి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి సుమారు 500 మంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మాట్లాడుతూ గత పదేండ్లుగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలకుల ముఖం చూసి ప్రజలు విసిగిపోయారని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చారంటే తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రభుత్వం పచ్చి మోసం చేసిందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని అన్నారు కెసిఆర్ పాలనలో దగా అవినీతి కుటుంబ రాజకీయాలు చేస్తూ కుంభకోణాలు నిరుద్యోగులను మోసం చేస్తుందని అన్నారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కి మద్దత్తు గా నిలబడి నియంతృత్వ నిరంకుశ పాలనను గద్దె దించాలని అన్నారు కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణ చూసి బిఅర్ఎస్ పార్టీకి భయం పుట్టుకుందని కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు పదేండ్లలో పెద్దపల్లి నియోజకవర్గంలో ఏమి అభివృద్ది చేయలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6గ్యారెంటీ పథకాలు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమన్నారు ఎన్నికలు వచ్చేసరికి సిలిండర్ 400 ఇస్తామని చెప్పడం బీఆర్ఎస్ ప్రభుత్వ మూర?త్వానికి నిదర్శనమని అన్నారు కెసిఆర్ ఇచ్చిన మేనిఫెస్టో మొత్తం అబద్ధమేనని పదేండ్లలో అనేకమైన ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చలేదని విమర్శించారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పెద్దపల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 22వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు సీనియర్ న్యాయవాది 9వ వార్డు కౌన్సిలర్ ఎరుకల కల్పన రమేష్ 26వ వార్డు కౌన్సిలర్ సుదమ్మల అమ్రిష్ 3వ వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్మ సరస్వతి సుధాకర్ కొట్టే లక్ష్మణ్ చీపతి సదానందం వెంకటేష్ పురుషోత్తం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు మరియు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో చేరారు వారందరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలి



- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్
- 17 శాతం లోపు తేమ ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై కొనుగోలు చేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు
- ధాన్యం కొనుగోలు అంశం పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -15 అక్షరం న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొను గోలుపై సంబంధిత అధికారుల తో సమీక్షించారు. లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ధాన్యం కొను గోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా దాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా రులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రా లను తనిఖీ చేసినపుడు చాలా కేంద్రాల్లో ఎటువంటి ఏర్పాట్లు చేయలేదని , ప్రతి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణకు కావలసిన మౌళిక సదుపాయా లు షెడ్, త్రాగు నీరు వంటి సదుపాయాలు ఖచ్చి తంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిం చారు. 17 శాతం లోపు తేమ, నాణ్యతా ప్రమాణా లతో ఉన్న ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -15 అక్షరం న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సీఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ చేయాలనీ, నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకోని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోలు సమయంలో రైస్ మిల్లర్లు ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం దించుకోవాలని, నాణ్యత పేరుతో ఎటువంటి కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి , జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పిలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



పెద్దపల్లి టౌన్ నవంబర్ 15 అక్షరం న్యూస్: బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో బీఎస్పీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కండువా కప్పి దాసరి ఉష పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపల్లి మండలం ముత్తారం నుండి గాజుల రమేష్ ఆధ్వర్యంలో ముత్తారం గ్రామ ఉపసర్పంచ్ చిలకల సంపత్ బీఆర్ఎస్ పార్టీ నుండి నేడు బీఎస్పీ పార్టీలోకి చేరారు అలాగే 6వ వార్డు మెంబర్ మానుపాటి కనుకయ్య తో పాటు 40 మహిళలు పార్టీలో చేరారు. ఎలిగేడు మండల కేంద్రం నుండి 4వ వార్డ్ మెంబర్ ముంజంపల్లి మల్లేష్, ఎనిమిదో వార్డు మాజీ వార్డ్ మెంబర్ మారం భాగ్యలక్ష్మి, పద్మశాలి సంఘం నాయకులు వంగ సర్వేశ్వర్ పార్టీలో చేరారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామం నుండి ఈర్ల కొమురన్న గారి ఆధ్వర్యంలో మాజీ వార్డ్ మెంబర్ అయిన సంటి సుమన్ బీఎస్పీలో చేరారు. కురమపల్లి గ్రామం నుండి గాజుల రమేష్ మరియు చిప్ప శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఇప్పలపల్లి బుచ్చయ్య, మెర్గ కృష్ణయ్య, చిప్ప శ్రీనివాస్ నల్ల రాజబాబు కూరపాటి శంకర్ నాగలక్ష్మి నారాయణ పద్మశాలి సంఘ నాయకులు బీఎస్పీ పార్టీలో చేరారు.

పెద్దకల్వల గ్రామ నుండి నార్ల గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో రెండుసార్లు వార్డ్ మెంబర్ గా చేసిన ఎరవేన లక్ష్మి నేడు బీఎస్పీ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమరయ్య, పెద్దపల్లి జెడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్ రాజ%శీ% మహంతా కృష్ణ యాదవ్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, పలువురు బీఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్....

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 15 అక్షరం న్యూస్: పెద్దపల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 22వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు (సీనియర్ న్యాయవాది), 9వ వార్డు కౌన్సిలర్ ఎరుకల కల్పన రమేష్, 26వ వార్డు కౌన్సిలర్ సుదమ్మల అమ్రిష్, 3వ వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్ము సరస్వతి సుధాకర్, కొట్టే లక్ష్మణ్, చీపతి సదానందం, వెంకటేష్, పురుషోత్తం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు కోరారు.

## ఆలయాలలో చోరీ చేసిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష



రాజన్న సిరిసిల్ల బ్యూరో/ నవంబర్ -15 (అక్షరం న్యూస్):పలు ఆల యాలలో చోరీకి కాల్పడ్డ కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు వెలువడించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు 29 జూన్ 2023 రోజున రగుడు ఎల్లమ్మ దేవాలయం, సిరిసిల్ల విశ్వనాథ ఆలయంలో చోరీ జరిగిందని ఆలయాల అధికారులు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చోరీ చేసిన మైలారం ఆశారాములు, బాలె నర్సి%శీ%హులను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. విచారణ అనంతరం విచారణ అధికారి బి.సిన నాయక్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సిఎంఎస్, ఎస్ఐ లావుడ్య శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ ద్వారా నిందితుడు నేరాన్ని కోర్టులో అంగీకరించటంతో కేసు పూర్వపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితుడికి 1 సంవత్సరం జైలు శిక్ష విధించారని టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీఆర్ యస్ లో చేరిన 150 కుటుంబాలు..

- వైరా మున్సిపాలిటీ 8 వార్డు లో కాంగ్రెస్ నుండి 50 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక...

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు బీఆర్ యస్‌లో చేరిక..

- పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించినా మదన్ లాల్..



ఖమ్మం/ వైరా నవంబర్ 15 (అక్షరంన్యూస్):

వైరా మున్సిపాలిటీ పరిధిలో 8 వార్డు లో యంగ్రతి గోపాలరావు,శ్యామ్ సన్ ,యంగ్రతి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన 50 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరారు వైరా లో ఖమ్మం ఆటో అడ్డ ఓనర్లు డ్రైవర్లు 100 మంది మదన్ లాల్ సమక్షంలో బీఆర్ యస్ లో చేరారు. వారికి కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చూసి బీఆర్ యస్ పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి అందుబాటులో ఉంటను అన్నారు,కార్మికులు అభివృద్ధి కీ పెద్ద పీట వేస్తుంది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు



**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 15(అక్షరం న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ క్రీడల్లో ఓదెల మండలం లోని కనపర్తి కొలనురు జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్ షార్ట్ పుడ్ రన్నింగ్ సాధించిన విద్యార్థులను మండల స్థాయి అధికారులు నీవు ఆరెపల్లి రాజయ్య రమేష్ ఏసుదాస్ శుభాకాంక్షలు తెలియజేశారు

## విజేతను అభినందించిన ఉపాధ్యాయులు



**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 15(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం మండలస్థాయి సాంఘిక శాస్త్ర టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ విజ్ఞాన్ ప్రతిష్ట న్ ఉపన్యాస పోటీలు నిర్వహించారు ఈ పోటీలో ఓదెల మోడల్ స్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి అభిజ్ఞ ప్రథమ బహుమతి గెలుపొందారు ఈ సందర్భంగా అభిజ్ఞను జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం పద్మ మోడల్ స్కూల్ హెచ్ఎం ఎండి జావేద్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు

## పెద్ద కాల్వలో ఇంటింటా ప్రచారం

- కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావుకు ఘన స్వాగతం
- ప్రజల నుండి అపూర్వస్పందన



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 15 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం పెద్ద కాలువల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు బుధవారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన విజయ రమణారావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రమణారావు తో పాటు ఇదే గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ కు గజమాలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రజలకు విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కలిగే ప్రయోజనాలు గురించి ప్రజలకు వివరించారు. పెద్దకాల్వల గ్రామంలో విజయ రమణారావుకు ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని గ్రామస్తులు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారంగుల రమేష్ ఉపసర్పంచ్ సంతోష్ అడ్డాల రవికుమార్ మాజీ ఎంపిటిసి ఉప్పు కొమురయ్య ఉప్పు అంజయ్య కోట మధురయ్య కోటి కొమురయ్య కలవల రమేష్ పానకంటి అజయ్ కుమార్ సలేంద్ర రవి నాంసా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపండి..

- సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా. శ్రీకాంత్.
- సీపీఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్,మమిళ్ళగూడెం
- ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం,పూలమాలలతో ఘన స్వాగతం..



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 15 (అక్షరంన్యూస్):** ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం కి ఓటేసి ప్రశ్నించే గొంతు నన్ను అసెంబ్లీకి పంపాలని సీపీఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపిచ్చారు. స్థానిక ఖమ్మం టూ టౌన్ లోని పెవిలియన్ గ్రౌండ్,మమిళ్ళగూడెం, ప్రాంతాలలో సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ విస్తృతంగా ప్రచారం నిర్వహించి,సమావేశాలు నిర్వహించడం జరిగింది.సీపీఎం కార్యకర్తలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ టూ టౌన్ ప్రాంతంలో సీపీఎం అధ్వర్యంలో మామిల్లగుడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అన్ని అన్నారు.ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు.అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అన్ని.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ సీపీఎం టూ టౌన్ కార్యదర్శి, బోడపట్ల.సుదర్శన్,నాయకులు మచ్చ.సూర్యం, లక్ష్మి, నర్రా.రమేష్,చింతల. రమేష్, తుడుం.ప్రవీణ్,జే.వెంకన్నబాబు, భూక్యా.ఉపేందర్ నాయక్, యాట.రాజేష్, బి.సాగర్, కే.రాజేష్, యమ్.డి. గౌస్,సి.యచ్. భద్రం,షేక్. హుస్సేన్, పకిర్ సాబ్, బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి. బిక్షం,నరపోగు. నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ 5 గనిపై కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

- రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం: కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్



**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి నవంబర్ 15 అక్షరం న్యూస్:** రామగుండం సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు- 5 పై బుధవారం సంఘటిత అసంఘటిత జిల్లా కన్వీనర్ పెంచాల తిరుపతి ఆధ్వర్యం నిర్వహించిన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా ప్రాజెక్టు ఆవరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకునిఅమ్మవారికి మొక్కులు సమర్పించారు.అనంతరం ప్రాజెక్టులో ఉన్న కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకుని ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో భాగంగా ఇన్కమ్ టాక్స్ ను రద్దు చేస్తామని పేర్కొన్నారు.అలాగే సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ వేతనాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. సింగరేణి లో రాజకీయ జోక్యం లేకుండా సురక్షిత పరిపాలన చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.సింగరేణిలో అనేక ప్రమాదాలు జరుగుతున్నయి వాటిమీద దృష్టి పెట్టరు కానీ,వాటిపై ప్రశ్నిస్తరాని భయంతో యాజమన్యం కావాలని చేస్తున్నరాని అన్నారు. కార్మికులను కలిసే స్వచ్ఛ కూడా యాజమన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు.ఎన్నికల కమిషన్ ఆలోచించి కార్మికుల కలిసి ఓటు అడిగే హక్కు కల్పించాలని కోరారు.సింగరేణి నిధులను దుర్వినియోగం పరిచిన కెసిఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పాలని అన్నారు.రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి కార్మికుల కష్టాలు తీరుస్తామని అండగా







ఉంటామని తెలిపారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.అంతకు ముందు ఫైవింక్లైన్ ఏరియా చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు.ఒగ్గు డోలు కళాకారుల ఆట పాటలతో టపాసులు మోతలతో ప్రాజెక్టు వరకు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,ఐ.ఎన్.టి.యు.సి నాయకులు,కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటు బుక్కులు పెన్నులు వితరణ..



**ఖమ్మం/ వైరా నవంబర్ 15 (అక్షరంన్యూస్):** వైరా కళా వేదిక వారి తల్లపురెడ్డి వీరభద్రారెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కొండకుడిమ, ఖానాపురం గొల్లెనపాడు ,వల్లపురం, అష్ట గుర్తి గోవిందపురం, గన్నవరం, ప్రాథమిక యుపిఎస్ స్కూల్లో పేన్నులు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు నోటుబుక్కులు పేన్నులు అందించినందుకుగాను గొల్లేనపాడు ఉపాధ్యాయులు కృతజ్ఞతగా వారికి శాలువా కప్పి సన్మానించారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి

- అభివృద్ధి చేసి చూపిస్తాను...
- అభ్యర్థిగా లగిసెట్టి శ్రీనివాస్...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం / నవంబర్ 15 (అక్షరం న్యూస్):** పోలీస్ స్టేషన్ వద్ద నుండి దాదాపు రెండు కిలోమీటర్ల ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో మహిళలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూరమాలవేసి ప్రజలకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా లగిశెట్టి శ్రీనివాస్ బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా వీర్నపల్లి మండలంలో ఏర్పడి సంవత్సరాలు గడుతున్న సరైన రోడ్డు లేదు నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే వెంటనే రోడ్డును నిర్మాణం వివిధ అభివృద్ధి పనులు చేసి చూపిస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో యువత నాయకులు సతీష్, సుమంత్, సంజీవ్,సతీష్, శ్రీనివాస్,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ డాక్టర్లు ఆత్మీయ సమావేశంలో ఆది...

- ప్రజలందరికీ ఇంటి మనిషిగా ఉంటా..సేవ చేస్తా



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 15 (అక్షరం న్యూస్):**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గమే నా సొంతఇల్లుగా..ప్రజలే కుటుంబసభ్యులుగా బతుకుతున్న తనకు ఒకసారి ఓటేసి గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీ డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు.బుధవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్లో ఆర్ఎంపీ డాక్టర్లతో ఆయన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. అన్ని వర్గాలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ..ఇంటి మనిషి లెక్క సేవ చేస్తానని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గడప తొక్కే మీరూ ..నన్ను అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు సహకరించి.. గెలిపించాలని ఆర్ఎంపీ డాక్టర్లను ఆది కోరారు.

# సీఎం కేసీఆర్‌పై, బీఆర్ఎస్‌పై ప్రజలకు పూర్తి నమ్మకం...





- దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మావద్దు
- రాష్ట్రంలో.. రామగుండంలో ఎగిరేది గులాబీ జెండా
- మీ బిడ్డను నేను ఆదరించండి... కారు గుర్తుకు ఓటు వేసి దీవించండి
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 15/ అక్షరం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పై టిఆర్ఎస్ పార్టీ పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ప్రజలందరూ తెలంగాణకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్షగా భావిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం జనగామ 9వ డివిజన్లో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన పాల్గొన్నారు. స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటి తిరుగుతూ.. కెసిఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ.. బిఆర్ఎస్కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ.. పేదల పాలిట దేవుడిగా నిలిచారని ఆయన అన్నారు. ఎన్నికలు రాగానే దొంగ మ్నెక్కులు మ్నెక్కుతూ లేనిపోని వాగ్ధానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్నా కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాల బుగ్గిపాలవుతాయని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సంక్షేమ అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయా పార్టీల కుళ్లు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నా రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండంలో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరిక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని.. అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా అరిగోస పడ్డారని, వారి నమ్మితే గోసపడుతామని మోసపోతాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నాసీఎం కేసీఆర్ కి ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమయోగ్యంగా ఉందని, ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు, వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న 'ఆసరా పెన్షన్' ను కెసిఆర్ రూ.2,016కు పెంచడం జరిగిందని, తిరిగి అధికారంలోకి రాగానే దశల వారీగా రూ.5,016కు పెంచుతామని అన్నారు. అలాగే దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే రూ.4,016కు పెంచడం జరిగిందని, నూతన ప్రభుత్వ హయాంలో 6 వేలకు పెంచుతామన్నారు. పంట పెట్టుబడి సాయం 'రైతు బంధు' ప్రవేశపెట్టింది కేసీఆర్ నని ప్రస్తుతం 10వేల రూపాయలు ఉన్న రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచుతామన్నారు. రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని, రేషన్ బియ్యంపై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాలనుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు 'అన్నపూర్ణ' పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 'కేసీఆర్ బీమా–ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామన్నారు. సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామన్నారు. 5లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 'కెసిఆర్ ఆరోగ్య రక్ష' పేరుతో 15 లక్షలకు పెంచుతామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరోనా మూలంగా దాదాపు రెండు సంవత్సరాలు పాలన కుంటుపడినా, నిధుల కొరత లేకుండా నియోజకవర్గంలో అభివృద్ధిని చేపట్టామన్నారు. ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సముదాయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతులకు ఖుర్జ్ కమ్మి





భూములకు పట్టాలు, యైటింక్లైన్ కాలనీ–పోతన కాలనీ మధ్య బ్రిడ్జి, కుందన పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 65 వేల కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా ఉన్నారని, వారంతా కెసిఆర్ రుణం తీర్చుకొని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. జనగాం గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కరకట్ట నిర్మాణం కోసం కృషి చేస్తానని.. ఇండ్ల పట్టాలు లేని పేదలకు పట్టాలు వచ్చే విధంగా, చెరువులోకి మురికిని రాకుండా ఎస్టిపి ఏర్పాటు చేసి బతుకమ్మ చెరువు అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. విజయమ్మ పౌండేషన్ ద్వారా మహిళ సాధికారత కేంద్రాలను ఎర్పాటు చేసి ఉచితంగా కుట్టు మిషన్ లో శిక్షణ అందించామన్నారు. సిఎం కేసీఆర్ ఋణం తీర్చుకోవాలని ముచ్చటగా మూడవ సారి కేసీఆర్ ని సిఎం చేయాలనీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందు ఆశీర్వాదం అందించాలన్నారు. ఈ నెల 18 వ తేదిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు కేటీఆర్ రోడ్ షోలో ఈ ప్రాంత ప్రజలందరు పాల్గొనాలని కోరారు. రాబోయే కాలంలో జనగామ గ్రామస్తులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే చందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత, శ్రీనివాస్, సరోజినీ, జనగామ నర్సయ్య, తోకల రమేష్, జనగామ చంద్రయ్య, కలవేన రవీందర్, అర్కుటి శంకర్, ఉదారి రాజమొగిలి,ఆర్.కె. నేత, బొమ్మెర కృష్ణ మూర్తి, గుమ్ముల అంజయ్య, గోలివాడ రాజబాబు, జనగామ సాయిలు, గుండబోయిన రాజు, గుండబోయిన సదన్, ముత్యాల రమేష్, పులి రాయమల్లు,ఉదారి రవీందర్,అడబాత్తుల శ్రీనివాస్, కొండ రవీందర్, సిద్ద తిరుపతి, అర్కుటి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా పలువురు బిఆర్ఎస్ పార్టీలోకి చేరగా, ఎమ్మెల్యే చందర్ వారికి కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు.

# ఖమ్మం.. ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లుంది..

**- ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 15 (అక్షరంన్యూస్):** కనీస సౌకర్యాలు కూడా కరువైన ఖమ్మం ఒకప్పుడు ఎట్లుండే.. నేడు అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేసిన ఖమ్మం ఇప్పుడు ఎట్లుంది అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలోని 46, 47, 48వ డివిజన్ నందు బీఆర్ ఎస్ శ్రేణులు అధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో ద్వారా పువ్వాడ ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు, ఆశీర్వాదాలు, ముస్లిం సోదరులు దత్తి లు కట్టి విజయోత్సవ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజల ఆకాంక్ష మేరకు డివిజన్ లో కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, కోట్ల రూపాయల నిధులు పారించి ముఖ్యంగా రోడ్లు, డ్రైన్ లు వేశామని అన్నారు. ఒకప్పుడు ఇవన్నీ ఉన్నాయా ఖమ్మంలో.. ఏక్కడ చెత్త, మురుగు లేకుండా పారిశుధ్య వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి క్లీన్ ఖమ్మంగా తీర్చిదిద్దినం అని అన్నారు. త్రాగునీటి కోసం ప్రజలు ప్రతి రోజు ట్యాంకర్ లపై ఆధారపడ్డ పరిస్థితులు గుర్తు చేసుకోవాలని, నేడు ఆ సమస్య ఉందా..? అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగు నేటి ఎద్దడికి శాస్వత చెక్ పెట్టి ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన త్రాగునీరు అందించామని అన్నారు. ఖమ్మం నగరంలో 3 పబ్లిక్ టాయిలెట్స్ ఉంటే నేను ఎమ్మెల్యే అయినంక 24 పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. నీ హయాంలో 25వేల నల్లా కనెక్షన్స్ ఉంటే ఇపుడు 75 వేలకు పెంచినం. ఖమ్మం నగరంలో ప్రతి అంతర్గత రొడ్లలో సీసీ రోడ్లు వేసిన.. ఇంటి నుండి బయట అడుగు పెడితే సీసీ రోడ్లు కనిపిస్తున్నాయి కదా.. ఒకప్పుడు ఖమ్మం నగరంలో 2వేలు ఉన్న గజం నెండు 20వేలకు పెరిగింది. అందుకు కారణం మనం చేసిన అభివృద్దే.. ప్రజల ఆదాయం పెరిగింది, సంపద పెరిగింది.. ఖమ్మం నగరం ఇంకా అభివృద్ధి చెందుతుంది. రాబోయే రోజుల్లో హైద్రాబాద్ తరువాత ఖమ్మం నగరం అంత అభివృద్ధి జరుగుతుంది. ఇవన్నీ మనం సాధించుకున్న ప్రగతికి నిదర్శనమని మళ్ళీ ఇవన్నీ ఇలానే కొనసాగాలంటే కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పోలీస్ అధికారిపై దాడి కేసులో నిందితునికి జైలు శిక్ష

**- పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల బ్యూరో/ నవంబర్- 15 (అక్షరం న్యూస్):పోలీస్ అధికారిపై దాడి చేసిన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష తోపాటు రూ. 2000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం రోజున తీర్పు వెల్లడించడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.28 జులై 2013 రోజున సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ లో తబ్లిక్ జమాత్, సున్ని జమాత్ కి చెందిన ముస్లిం కులస్తులు రెండు గ్రూపులుగా విడిపోయి గొడవలు పడుతున్నారని సిరిసిల్ల పోలీస్ స్టేషన్ కి సమాచారం అందింది. అప్పటి సిరిసిల్ల సి .ఐ నాగేంద్రచారి తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గొడవను ఆపే ప్రయత్నం చేస్తుండగా సిరిసిల్లకి చెందిన మహమ్మద్ తాజ్ అనే వ్యక్తి సిఐ పైకి రాయి విసరగా చేతికి గాయమైంది. ఇట్టి సంఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి మహమ్మద్ తాజ్ ని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు. ప్రాసిక్యూషన్ తరపున పి.పి. చెలుమల సందీప్ వాదించగా, కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ. శ్రీకాంత్ ఆధ్యర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ తొమ్మిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి జైలు శిక్షతో పాటు 2000 రూపాయల జరిమానా విధించనున్నట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని,పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ విధులు నిర్వహిస్తున్న విధులకు ఆటంకం కలిగించిన, చట్టాన్ని చేతిలోకి తీసుకొని పోలీస్ అధికారులు, సిబ్బంది పై దురుసుగా ప్రవర్తిస్తూ జీవన విధానానికి ఆటంకం కలిగించిన వారు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సత్తుపల్లిలో గెలుపే మా లక్ష్యంగా గడపగడపకు బిజెపి ప్రచారం..

**- తెలంగాణలో కాబోయే బిజెపి ప్రభుత్వమే..**

**- సత్తుపల్లి భాజపా అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 15 (అక్షరంన్యూస్):** బిజెపి తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన ప్రచార కార్యక్రమంలో భాజాపా సత్తుపల్లి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు రాష్ట్ర నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కనకాల వెంకటరమణ నియోజకవర్గ కన్వీనర్ వీరం రాజు పాల్గొని తల్లాడలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ దేశంలో నరేంద్ర మోడీ పాలన వలె రాష్ట్రంలో కూడా బిజెపి పాలన వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలోకి నడిపిస్తామని కుటుంబ పాలనను అంతమొందిస్తామని వేలమంది బలిదాన ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో కేవలం కునుకుంభవాలనే సాగిస్తామని ఆ కుటుంబ పాలనకు చరమగీతం పడతామని తెలుపుకుంటూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. సత్తుపల్లి లో భాజాపాను ఆదరిస్తే ఎల్లవేళలా మీ వెంటే ఉంటూ మీకు సత్తుపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలోకి నడిపిస్తామని ఓటర్లని ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా నాయకులు తజావత్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, మండల కార్యదర్శి రాయల రమేష్, మండల యువమోర్చా అధ్యక్షుడు ఎల్లంకి సుధాకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార హెూరు...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/ నవంబర్ 15 (అక్షరం న్యూస్):** గర్జనపల్లి గ్రామంలో మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి గర్జనపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్ కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూల సంతోష్ నాయక్, జెడ్పిటిసి కళావతి సురేష్, సర్పంచ్ గొర్రె కరుణా రంజిత్, మహిళ అధ్యక్షురాలు కల, రామస్వామి శ్రీ రామ్ నాయక్ ,సోషల్ మీడియా కన్వీనర్ చిరంజీవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 15 (అక్షరం న్యూస్):** భూక్యతండ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ ను మద్దతుగా తండాలో ఇంటింటికి తిరిగి మన కారు గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఇంటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాతనే అందరికీ న్యాయం జరిగిందని ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చిందని అని అన్నారు.వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్ కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూగులోత్ భారతి ,గ్రామ ఉప సర్పంచ్ రమవత్ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు బాదావత్ రవి ,ఏఎంసి వైస్ చైర్మన్ భూక్య తులసిరాం, అల్మాస్పూర్ సొసైటీ డైరెక్టర్ గుగులోత్ దేవేందర్ నాయక్, గ్రామ నాయకులు భూక్య పీరియ ,భూక్యా రఘు,గూగులోత్ శివరాం, లకవత్ శ్రీనివాస్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బూత్ సమావేశం..

వెంకటేశ్వర పల్లె లో గ్రామ శాఖ ఆధ్వర్యంలో బూత్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్యాక్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆవుల మహేందర్ మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్ పాల్గొన్నారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఎన్నికల ఇంచార్జ్ పెర్యాల దేవేందర్ రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి ఒక యుద్ధ సైనికుల్లాగా పనిచేసి మంచి మనసున్న నాయకుడు నిజాయితీపరుడు నిస్వార్ధపరుడు అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు వివరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరడం జరిగింది ముచ్చటగా మూడోసారి కెసిఆర్ గారిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బీఆర్ఎస్ కార్యకర్తలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 15 (అక్షరం న్యూస్):** కోహెడ మండలం శనిగరం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారములో భాగంగా గ్రామంలో వాడవాడలా తిరుగుతూ హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి,సీనియర్ నాయకులు నాగరాజు మధుసూదన్ రావు,సీనియర్ నాయకులు కర్ర రవీందర్, మాజీ సర్పంచ్ గాజే శ్రీధర్,రైతుబంధు కోఆర్డినేటర్ కర్ర బిక్షపతి, సిద్దిపేట జిల్లా ఫారెస్ట్ మెంబర్ అబ్దుల్ రహీం, గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె తిరుపతి, కోపరేటివ్ డైరెక్టర్ గోంటి లక్ష్మయ్య, వార్డు మెంబెర్స్ కడవ రాజు ఆరిఫ్, ఆకుల రవి, గాజె నరేష్, బండారి ఆగయ్య, ,కొంపల్లి శశిధర్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 16(అక్షరం న్యూస్ ):** బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వోడితల సతీష్ కుమార్ హైట్రిక్ గెలుపే లక్ష్యంగా హుస్నాబాద్ పట్టణంలోని 19 వ వార్డు లో వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీష్ మరియు వార్డు ఇంచార్జీ బండి పుష్ప గార్ల అధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంను నిర్వహించారు.వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీష్ బి ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రతి ఇంటి ఇంటికి తిరిగి కేసిఆర్ అభివృధి పథకాలను వివరించి ప్రతి ఒకరు బాధ్యతగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, బీ ఆర్ యస్ పార్టీ అభిమానులు ప్రచారంలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 15/ అక్షరం న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, కౌన్సిలర్ పద్మ రావుల ఆధ్వర్యంలో కస్తూరి నరేందర్ సమక్షంలో మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ బీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు చేరారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ రాజు, నగేష్, రవికాంత్, నరేందర్, కుమార్, వినోద్, నిలేష్, ప్రభాకర్, ప్రియతం, విశ్వనాథ, సూర్య ప్రకాష్ రావు, మధు, ప్రభాకర్, తరుణ్, సాయి, దేవేందర్, మనుష్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ అన్న విజయం ఖాయం!

**-అక్కన్నపేట అంతా పొన్నమన్న వెంటే..**

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండ్రాల దాము..**



**అక్కన్న పెట్ /సిద్దిపేట నవంబర్ 16(అక్షరం న్యూస్ ):** హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ అన్న గెలుపు ఖాయమని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండ్రాల దాము అన్నారు. బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన జనాభా ఉన్నటువంటి అక్కన్నపేట మండల కేంద్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. ఇప్పటివరకు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలు కూడా నిర్మించలేదని అన్నారు. అసలు అక్కన్నపేట నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఈ మండల అభివృద్ధి కోసం పోరాడే వాళ్ళని, కొత్త మండలం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికార యంత్రాంగానికి సంబంధించి ఆఫీసులు ఏర్పాటు చేయలేదని వాపోయారు. అక్కన్నపేట మండలం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే గిరిజనులను విస్మరించారని తెలియజేశారు. ఇక గౌరవెల్లి ప్రాజెక్టు కుర్చీ వేసుకుని నిర్మిస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని, ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు కూడా నీరు అందలేదని, ఇదే ఎమ్మెల్యే సతీష్ కుమార్ అసమర్ధ పాలనకు నిదర్శనమని తెలియజేశారు. అలాగే నిర్వాసితులకు బేడీలు వేసిన గొప్ప ఎమ్మెల్యే సతీష్ కుమార్ అని అన్నారు. మండల కేంద్రంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా రాలేదని, బీసీ బందు పేరుతో ఊరించారని తెలియజేశారు. ఇలా అక్కన్నపేటను ఎలాంటి అభివృద్ధి కూడా చేయలేని ఎమ్మెల్యేను తప్పకుండా ప్రజలు ఓడిస్తారని, పొన్నం ప్రభాకర్ అన్న విజయం ఖాయమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకీర్తి మునిరాజ్,టౌన్ అధ్యక్షులు దేవునూరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక త్రిమూర్తి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు బండి రాజు, సూదిల సతీష్, మునిగే రాజు, చింతల సతీష్, సురేందర్, రమేష్, చెన్న రాయుడు,విక్రమ్,బండి అఖిల్,శ్రీధర్ యాదవ్, చిరంజీవి,సాంబరాజు, రాకేష్,అనిల్,శ్రీనివాస్,రమేష్ నాయక్, సాయికుమార్, శేఖర్, దిలీప్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులు, రైతులకు కొండంత అండ ఎర్రజెండా..



**- అమ్ముడు పోయే సరుకుకు ఓట్లు వేయుద్దు**

**- పేద ప్రజల తరపున పోరాడే వారికి ఓటు వేయండి**

**- బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించండి**

**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం/ వైరా నవంబర్ 15 (అక్షరంన్యూస్):** నాటి నుంచి నేటి వరకు పోడు సాగుదారులు, రైతులకు అండగా ఎర్రజెండా ఉన్నదని, అవకాశవాద రాజకీయాలు చేస్తూ పార్టీలు మారే అభ్యర్థులను ఓడించి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. బుధవారం మండల పరిధిలోని జింకలగూడెం, రెబ్బవరం, ఖానాపురం, గొల్లపూడి, పాలడుగు, వల్లాపురం, అష్టగుర్తి, గొల్లెనపాడు గ్రామాల్లో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే పేద ప్రజలు, రైతులు, బుడుగు బలహీన వర్గాల పక్షాన మాట్లాడతారని, ప్రభుత్వం చేసే అవినీతి, అక్రమాలను బయటపెట్టి ప్రశ్నిస్తారని భయపడి కమ్యూనిస్టులను గెలవకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో వచ్చి ఓట్లు అడిగే వారి గురించి విజ్ఞతతో ఆలోచించాలని, ఎవరికి ఓటు వేస్తే భద్రంగా ఉంటుందో, ఓటు విలువ, గౌరవం పెరుగుతుందో వారికి ఓటు వేయాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందని, అవినీతి, దోపిడీ చేసి సంపాదించిన డబ్బులు పెట్టి ఓట్లు కొనుక్కొని, ఎమ్మెల్యే పదవిని అమ్ముకునే వారికి ఓట్లు వేయొద్దని, బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ గతంలో వైరాలో గెలిచిన ఎమ్మెల్యేలు ఏ పార్టీ తరపున గెలిచారో, ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆలోచించి ఓట్లు వేయాలని, ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా గెలిపించిన ప్రజలను మోసం చేసి కారు ఎక్కి ప్రగతి భవనం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వైరా మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క కొత్త రేషన్ కార్డు, ఒక్క ఆసరా పింఛన్లు ఇవ్వలేదని విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు పోడు సాగుదారులు, రైతులకు అండగా ఎర్రజెండా ఉన్నదని, భూక్యా వీరభద్రానికి పోరాట చరిత్ర ఉన్నదని, పోడు రైతుల హక్కుల కోసం చర్లపల్లి జైలులో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాడని తెలిపారు. కమ్యూనిస్టు, అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు ప్రజలు ఆలోచించాలి స్థిరమైన అభివృద్ధి సాధించడానికి, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక అవుతానని, ప్రజా సంక్షేమం కోసం సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పారుపల్లి ఝాన్సీ, మండల నాయకులు బాజోజు రమణ, తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహనరావు, వనమా చిన్న సత్యనారాయణ, జెర్రిపోతుల పుష్పరాజ్యం, షేక్ షైనాబి, తాళ్లూరు నాగేశ్వరరావు, సామినేని బాబు, తూము సుధాకర్, పరుచూరి గోపి, దొంతెబోయిన గంటమ్మ, షేక్ బిలాల్, షేక్ మజీద్, మజీద్ బి, ఫాతిమా, రెహానా తదితరులు పాల్గొన్నారు.



# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- ఖమ్మం రూరల్ మండల కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 15 (అక్షరంన్యూస్):** ఎవరెన్ని మాయ మోసపు మాటలు చెప్పినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం జరిగిన పాలేరు నియోజకవర్గ ఖమ్మం రూరల్ మండల కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ మాట్లాడారు. దేశంలోనే తెలంగాణాలో అద్భుత ప్రగతి జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లి, ప్రజల్ని చైతన్యపర్చాలన్నారు.ప్రతి కుటుంబం ప్రభుత్వం నుంచి లబ్ది పొందిందని చెప్పారు. పొందిన మేలు మర్చిపోకుండా కేసీఆర్ కు అండగా ఉండి,పాలేరు నుంచి కందాల ఉపేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాలన్నారు . కందాల గెలిస్తేనే పాలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఎన్నికలప్పుడు వచ్చి మాయ మాటలతో బురిడీ కొట్టించే వారి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు సంభాని%% చంద్రశేఖర్, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పీటీసీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ నేతృత్వంలో..**

వ్యాపారాలకు తెలంగాణా ఎంతో అనువైన, అనుకూలమైన గడ్డ ....తెలంగాణా ప్రభుత్వం వ్యాపార వర్గాలకు ఎన్నో రాయితీలు, ప్రోత్సహాలు ఇచ్చి, పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఖమ్మంలో ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు మంత్రి, పార్టీ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి, పాల్గొని, మాట్లాడారు. వ్యాపారులకు అనుకూలమైన, సులువైన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభుత్వం దిట్ట అని అన్నారు. అందువల్లనే రాష్ట్రం పారిశ్రామిక%శీ%గా అద్భుతమైన ప్రగతిని సాధించిందని అన్నారు.మళ్లీ ప్రభుత్వం ఏర్పడగానే మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ ను దీవించి, మంచి మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

**ఖమ్మంలో రోడ్డు షోలు ...**

ఖమ్మం నగరంలో రోడ్డు షోల్లో మంత్రి, పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైరా రోడ్డు, బీకే బజార్, నిజాంపేట్ తదితర ప్రాంతాల్లో రోడ్డు షో కొనసాగింది. పువ్వాడను గెలిపించాలని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రజల్ని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 15/అక్షరం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి ఎంపీటీసీ క్లస్టర్ పరిధిలోని రాంపూర్ గ్రామం లో నిర్వహించిన ప్రచారంలో భాగంగా అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ బానోత్ నెహ్రు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ఈ ప్రచారం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒడిసిఎంస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, మిషన్ కాకతీయ,కొత్త పోడు భూములకు,పట్టాలు వాటికీ రైతు బందు,ఇంటి ఇంటికి త్రాగు నీరు, రైతుభీమా,ను దేశంలోనే అత్యంత ప్రజా సంక్షేమ పథకాలు పేదలకు శ్రీరామ రక్ష గా ఉన్నాయని అన్నారు,అభివృద్ధి కి ఆకర్షతులైన రాంపూర్ గ్రామానికి చెందిన 35 కుటుంబాలు సిపిఐఎంల్ నూడేమోక్రాసి, కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన ఒడిసిఎంస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, చేరిన వారి వివరాలు ఇలా వున్నాయి,ఈక యాకబాబు, ఈక శ్రీలత (మాజీ సర్పంచ్ ), కల్తీ సారయ్య,ఈక లక్ష్మయ్య, చింత ఎల్లాస్వామి,అలెం సార య్య,అరెం యాకబాబు, పుల్సం నర్సయ్య,ఈర్ప కృష్ణ, ఈర్ప నారాయణ,పుల్సం రామ య్య,ఈక సాంబయ్య,ఈక సారయ్య,కల్తీ నర్సింగ రావు, గొంది శిలామెన్,పుల్సం మహే ష్,ఈక సాంబయ్య,సుతారి వెంకన్న,దారం రమేష్,కల్తీ లక్ష్మినారాయణ,నాలి సాంబ య్య,ధనసరి రాజబాబు,ఈర్ప మల్లికార్జున్,చెన్నూరు రామ కృష్ణ,ఈర్ప సతీష్,ఈక పొట్ట య్య,ఆసిన్ కుమార్,పుల్సం రఘు,పులుసం ప్రకాష్,బుర్కా ఆదిత్య,ఈక నారాయణ, పుల్సం మధు,లు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు,ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు పుల్సం రమేష్,గజ్జి కొంరెల్లి, సొసైటీ డైరెక్టర్ రామోజీ, మండల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేయాలి..

-సీపీఐ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కన్వీనర్ మంద పవన్..



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 16(అక్షరం న్యూస్ ):** హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని,బిఆర్ఎస్ ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని హుస్నాబాద్ నియోజకవర్గ సీపీఐ ఎన్నికల సమన్వయ కన్వీనర్ మంద పవన్ అన్నారు.బుధవారం రోజున హుస్నాబాద్ లోని స్థానిక అణభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని ఓడించడానికి శాయశక్తులా పని చేయాలని,సీపీఐ బలపర్చిన పొన్నం ప్రభాకర్ ను గెలిపించుట కొరకు కృషి చేయాలన్నారు.గెలుపు కోసం,ఎన్నికల ప్రచారం కార్యకర్తలకు విధివిధానాలు,దిశ నిర్దేశం తెలియజేయడానికి ఈ నెల 17 న హుస్నాబాద్ లో సీపీఐ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించబోతున్నామని,దానికి ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరు అవుతారని,పెద్ద ఎత్తున కార్యక్రమన్నీ విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు మర్రి వెంకటస్వామి,కర్రె భిక్షపతి,సీపీఐ మండల కార్యదర్శులు గడిపే మల్లేష్,ఆదరి శ్రీనివాస్,లక్ష్మారెడ్డి,కొమ్ముల భాస్కర్,ముంజ గోపి,కార్యవర్గ సభ్యులు అందె స్వామి, కొయ్యడా సృజన్ కుమార్,జాగిరి సత్యనారాయణ,యెడల వనేశ్,మహిళా నాయకురాలు గూడెం లక్ష్మి,యధా పద్మ,మంచాల రమ,విద్యార్థి నాయకులు జేరిపోతుల జనార్దన్,బాశబోయిన సంతోష్,చట్ల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్యా సమావేశం

**అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 16 (అక్షరం న్యూస్) :** అక్కన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11.00 గంటలకు శ్రీమతి మాలోతు. లక్ష్మీ భీలునాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని సభ్యులు హాజరు కావాలని ఎంపిడిఓ సత్యపాల్ తెలిపారు.

## సతీష్ కుమార్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధి

**-తురుకావానికుంట,ధర్మారం, పోతారం (జె)గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి,యువజన,సోషల్ మీడియా విభాగాల ప్రచారం.**
**-దళిత బంధు పథకంతో వ్యాపారవేత్తలుగా ఎదిగిన దళితులు**
**-గ్రామగ్రామాన వెల్లివిరిసిన గులాబీ జెండా అభివృద్ధి పనులు**
**-ముక్తకంఠంతో వొడితల సతీషన్న కె మా ఓటు.**



**అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 16 ( అక్షరం న్యూస్):** గత ప్రభుత్వాల చేయని పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గారి కృషితో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పలు గ్రామాల యువకులు ఆనందం వ్యక్తం చేశారు,మేమంతా సతీషన్న వెంటే ఉంటామని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు అమలులో పాలుపంచుకుంటూ వొడితల సతీష్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పుల్లూరి శ్యామ్, మండల యువజన విభాగం అధ్యక్షులు చిట్యాల సంపత్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఇరుగు రమేష్ మరియు విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వొద్దిరాల అజయ్,మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు చల్లూరి తిరుపతి,ఆయా గ్రామాల యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రానుంది



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 15/ అక్షరం న్యూస్ :** కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీనే తెలంగాణ రాష్ట్రంలోనూ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం బీజేపీ పార్టీలో చేరారు. తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ అనుచరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డిల సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. వారి పబ్బంగడుపుకునేందుకు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వారు అందరు తోడు దొంగలేనన్నారు. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మి మోసపోవద్దు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే అది కేవలం బీజేపీకే సాధ్యమన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొని బీజేపీ కారు గుర్తుకు ఓటు గుద్దాలని గుర్తు చేశారు. బీజేపీ పార్టీ లో చేరిన వారిలో తెలంగాణ రాష్ట్ర హూలియో దాసరి యూత్ ప్రెసిడెంట్ దేవులపల్లి స్వామి, సినీ ఆర్టిస్ట్ తలారి ఆశోక్, రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి అడికే మహేందర్, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కుమారస్వామి, సీనియర్ నాయకులు పెండ్యాల నర్సింగ్‌రావు, సంరెడ్డి సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.